సంరక్షకులకు సహాయం

ఈ పుస్తకం – డిమెన్షియా (మతిభ్రంశం)కి సంబంధించిన సమాచారాన్ని – మన అందరికోసం సులభమైన శైలిలో అందజేస్తోంది. ఈ వ్యాధిగ్రస్తులు – వ్యాధిని ఎదుర్కోవటం గురించి, స్వయం సహాయంతోపాటుగా తమ కుటుంబ సభ్యులనుంచి, అలాగే ఇతర బాధిత కుటుంబ సభ్యుల మధ్య పరస్పర సహాయ కార్యకలాపాలు పొందడానికి చేసుకోవలసిన ఏర్పాట్లగురించి ఉపయుక్తమైన నిర్దిష్ట సమాచారాన్ని అందిస్తుంది. అల్జీమర్స్ డిసీజ్ ఇంటర్నేషనల్ సభ్యుల సహకారంతో ఈ పుస్తకాన్ని రూపొందించడం జరిగింది.

ముఖ్యమైన పదాలు: అల్జీమర్స్ వ్యాధి, డిమెన్షియా (మతిభ్రంశం), కుటుంబ సహాయ బృందాలు, సామాజిక సహాయం, స్వయం సహాయక బృందాలు.

సోషల్ ఛేంజ్ అండ్ మెంటల్ హెల్త్ శాఖ
ప్రపంచ ఆరోగ్య సంస్థ, జెనీవా

ఎఆర్ డిఎస్ఐ హైదరాబాదు డెక్కన్ ద్వారా పంపిణీ చెయ్యబడింది

విషయ సూచిక

ముందుమాట........

డిమెన్షియా (మతిభ్రంశం) గురించి ప్రధమిక సమాచారము.........

డిమెన్షియాను అదుపు చెయ్యడానికి (సంబాళించడానికి) ఆచరణయోగ్యమైన చిట్కాలు..........

సంరక్షణలో వ్యక్తిగత, భావోద్వేగపరమైన ఒత్తిడి..........

మిమ్మల్ని మీరు సంరక్షించుకోవడం.........

సంరక్షకుడికి సహాయం..........

మీ సహాయంకోసం ఓ ఆధారం........ ఎఆర్ డిఎస్ఐ హైదరాబాద్ దక్కన్

* * *

డిమెన్షియా రోగి (వ్యక్తి) సంరక్షణను స్వీకరించిన వ్యక్తికి సహాయపడడమే లక్ష్యంగా ఈ పుస్తకం రూపొందించబడింది. బాధితుల సమస్యలను ఓ సవాలుగా స్వీకరించిన సంరక్షకులకు ఈ పుస్తకంలోని సమాచారం ఎంతగానో ఉపయోగపడుతుంది.

విషయ పరిజ్ఞానంగల సంరక్షకుడైతే – డిమెన్షియాతో బాధపడే వ్యక్తి జీవితాన్నేకాక తనను కూడా చక్కగా తీర్చిదిద్దుకోగలుగుతాడు.

ఈ పుస్తకంలో తరచుగా ‘సంరక్షకుడు’ అనే పదాన్ని వాడడం జరిగింది. సంరక్షకుడు అంటే - జీవిత భాగస్వామి లేదా కుటుంబసభ్యుడు కావచ్చు లేదా డిమెన్షియా బాధితుడి పట్ల సంరక్షణ బాధ్యత వహించే ఆరోగ్య వృత్తి పరుడు కావచ్చు.

© ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) 1994

పునర్ముద్రణ జూన్ 2000, జనవరి 2006

ఎఆర్ డిఎస్ఐ హైదరాబాదు డెక్కన్ ద్వారా పంపిణీ చెయ్యబడింది

ఈ పుస్తకం ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) వారి లాంఛనప్రాయమైన ప్రచురణకాదు. ఐనా అన్ని హక్కులు WHOకే ఉన్నాయి. ఈ పుస్తకాన్ని స్వేచ్ఛగా సమీక్షించవచ్చు. కొంతభాగం లేదా పూర్తిగా సంగ్రహపరచినా, కొంతభాగం పునర్ముద్రణ చేసినా లేదా అనువాదం చేసినా ఆమోదయోగ్యమేకాని, అది అమ్మకానికి లేదా వాణిజ్య ప్రయోజనానికి కాని వినియోగించకూడదు. ఈ పుస్తకంలో రచయితలు వ్యక్తం చేసిన భావాలన్నిటికీ – వారే బాధ్యులు.

ముందుమాట

ప్రపంచంలోని అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లోని కుటుంబ స్వయం సహాయ బృందాలు ఈ పుస్తకాన్ని రూపొందించాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO)తో కలిసి పనిచేస్తున్న, లాభాపేక్ష లేని ప్రభుత్వేతర సంస్థ ఆల్జీమర్స్ డిసీజ్ ఇంటర్నేషనల్ వారి సౌజన్యంతో ఇది తయారైనది. అందుకు వారికి మా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము. డిమెన్షియా రోగి ఉన్న కుటుంబ సభ్యుల అనుభవాలు, వారి ప్రగాఢ మనోభావాలను ఈ పుస్తకంలో పొందు పరచాము.

ఈ పుస్తకంలో తమ అనుభవాలను, మనోభావాలను వివరించినవారిలో చాలామంది డిమెన్షియా రోగికి సంబంధించిన బంధువులు, పిల్లలు, జీవిత భాగస్వాములు, తోడబుట్టినవారే. వాళ్ళందరికి రోగి స్థితిగతులను అదుపు చేయడంలో (సంభాళించడంలో) సుదీర్ఘమైన నిజజీవితానుభవాలున్నాయి. వీరి మనోభావాల అనుభవాలను ఇలా పుస్తక రూపంలో అందించడంద్వారా, చాలా మంది పడుతున్న బాధలు, కష్టాలు కొంతవరకైనా తగ్గడానికి పరోక్షంగా అవకాశం ఉంటుందని మేము ఆశిస్తున్నాము.

ఇక ప్రచురించిన అంశాల విషయానికి వస్తే, ప్రధానంగా ప్రత్యక్షానుభవం ఉన్న కుటుంబ సభ్యులే వీటిని వ్రాసినా (రాసినా) కొందరు విశిష్టస్థాయి నిపుణులు కూడా తమ రచనలను అందచేయడం జరిగింది. రచనలు – రోగుల కుటుంబ సభ్యుల అనుభవాల ఆధారంగా రూపు దిద్దుకున్నప్పటికి – ఆ సమాచారాన్ని ఓ సైంటిఫిక్ పత్రికా ధోరణిలో కాకుండా అందుకు భిన్నంగా తీర్చిదిద్దాము. ఆ విధంగా – ప్రజారోగ్య దృక్పదం రీత్యా ఇది అత్యంత విలువైన సమాచారానికి దర్పణంగా నిలిచింది.

ఎఆర్ డిఎస్ఐ హైదరాబాదు డెక్కన్ ద్వారా పంపిణీ చెయ్యబడింది

ఈ ప్రచురణకు దిగువ పేర్కొన్నవారు తమ సహకారాన్ని అందించారు: శ్రీ బ్రైన్ మోస్ (ఆస్ట్రేలియా), డా. నోరి గ్రాహమ్ (యుకె), శ్రీమతి ఫ్రాన్సెస్కా జోర్డాన్ (ఆస్ట్రేలియా), కుమారి ఎ. శ్రీహర్ మరియు శ్రీమతి రేచల్ బిల్లింగ్టన్ (యుఎస్ఎ).

ఈ పుస్తకానికి సంబంధించిన మరో అంశం – దీనికిగల సాంకేతిక నేపథ్యం. అభివృద్ధి చెందుతున్న దేశాలలోని ప్రజల అనుభవాలు, దృక్పధాలనే ఈ పుస్తకంలో చేర్చినప్పటికీ, ఇది ప్రధానంగా ఓ నిర్దిష్ట సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక వాతావరణాన్నే ప్రతిబింబిస్తోంది. వేర్వేరు నమ్మకాలు, సాంఘిక వ్యవస్థలు, ఆరోగ్య సంరక్షణా విధానాలు, భిన్న విభిన్న సాంఘిక, ఆర్థిక పరిస్థితులు ఉన్న వివిధ ప్రాంతాలు దేశాలలో ఈ పుస్తకంలో వ్యక్తం చేసిన భావాలకు ఏ మేరకు ఆచరణలో ఉపయోగపడతాయో, అసలు ఉపయుక్తమవుతాయో లేదా కూడా తెలియాలంటే, మనం వేచి చూడాల్సిందే. స్థానికపరంగా అనుసరించవలసిన అంశాలు కొన్ని ఉంటే ఉండవచ్చును కాని మౌలిక ఉద్దేశాలు మాత్రం అంగీకారయోగ్యమైనవేనని మేము భావిస్తున్నాము.

ఈ ప్రచురణ WHO సభ్యత్వంగల దేశాలకు, ప్రభుత్వేతర సంస్థలు, సాధారణ ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉంది. ఈ పుస్తకానికి విస్తృత ప్రాముఖ్యం లభిస్తుందని, సమస్యతో ప్రగాఢమైన సంబంధం ఉన్నవారితోపాటు, అత్యధిక అవసరం ఉన్నవారందరికి కూడా ఇది ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాము.

డా. జె ఎమ్ బెర్టొలెట్
సీనియర్ మెడికల్ ఆఫీసర్
మెంటల్ హెల్త్ విభాగం
వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (ప్రపంచ ఆరోగ్య సంస్థ)
సిహెచ్-1211 జెనీవా 27
స్విట్జర్లాండ్

తెలుగు అనువాదం: వి. బాలకృష్ణ, ఈశ్వర్

డిమెన్షియాకు సంబంధించిన మూల సమాచారం

డిమెన్షియా అంటే ఏమిటి?

రోగప్రక్రియలో భాగంగా డిమెన్షియా ఏర్పడుతుంది. మెదడు మామూలుగా పనిచెయ్యడం తగ్గి, అది కొనసాగి చివరికి తీవ్రమయ్యే వివిధ మెదడు లోపాలను వివరించడానికి ఈ పదాన్ని ఉపయోగిస్తారు. జ్ఞాపకశక్తి, ఆలోచన, ప్రవర్తన మరియు భావోద్రేకాలపై డిమెన్షియా ప్రభావం చూపుతుంది.

సమాజంలోని ప్రతివారిపై డిమెన్షియా ప్రభావాన్ని చూపుతుంది మరియు సామాజిక స్థితి, లింగంభేదం, మానవ మూలాలు లేదా భౌగోళిక ప్రదేశాలతో సంబంధం ఉండదు. వయసు మళ్ళినవారిలో డిమెన్షియా ఎక్కువగా ఉన్నప్పటికీ, యుక్తవయసులో ఉన్నవారుకూడా ప్రభావితమౌతారు.

డిమెన్షియాకు కారణమేమిటి?

మెదడులో అనేక మార్పులను కలిగించే అనేక రోగాలవలన డిమెన్షియా ఏర్పడుతుంది దీనితో చివరికి నాడీకణాలు (న్యూరాన్స్) తగ్గిపోతాయి. డిమెన్షియాకు కారణమయ్యే రోగాలు ఏమనగా:

అల్జీమర్స్ వ్యాధి

ఇది డిమెన్షియాకు అత్యంత సాధారణ కారణం మరియు డిమెన్షియాకు 50% - 60% వరకు కారణమవుతుంది. ఇది మెదడు కణాలు మరియు నరాలను నాశనం చెయ్యడంతో మెదడులో సమాచారాన్ని మోసుకుపోయే ప్రవాహకాలను, ముఖ్యంగా జ్ఞాపకశక్తిని నిల్వచేసే వాటిని, ఆటంకపరుస్తుంది.

వాస్కులార్ డిమెన్షియా

ఆక్సిజన్ కలిసిన రక్తాన్ని తీసుకువచ్చే రక్తనాళాల నెట్ వర్కుపై మెదడు ఆధారపడుతుంది. మెదడుకు అందే ఆక్సిజన్ సరఫరా ఆగిపోతే, మెదడు కణాలు చనిపోతాయి మరియు దీనివలన వాస్కులార్ డిమెన్షియా లక్షణాలు సంభవిస్తాయి. ఈ లక్షణాలు అకస్మాత్తుగా, ఒక స్ట్రోక్ తర్వాత, లేదా చిన్న స్ట్రోకులు సంభవించినప్పుడు కన్పించవచ్చు.

లూవి బాడీలతో డిమెన్షియా

ఈ రకమైన డిమెన్షియాకు నాడీ కణాల లోపల అభివృద్ధి చెందే చిన్న గుండ్రటి నిర్మాణాలతో ఈ పేరు వచ్చింది. ఈ కణాలు ఉండడం వలన మెదడు కణజాలాలు పాడైపోతాయి. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మరియు భాషానైపుణ్యాలు ప్రభావితమౌతాయు.

ఫ్రొంటో-టెంపోరల్ డిమెన్షియా (పిక్స్ రోగంతో కలుపుకుని)

ఫ్రొంటో-టెంపోరల్ డిమెన్షియాలో, దీనివలన సాధారణంగా మెదడు ముందు భాగం పాడవుతుంది. జ్ఞాపకశక్తికన్నా ముందు వ్యక్తిత్వం మరియు ప్రవర్తన ప్రభావితమవుతాయి.

డిమెన్షియాకు అరుదైన కారణాలు

డిమెన్షియాకు చాలా ఇతర అరుదైన కారాణాలున్నాయి, ప్రోగ్రెస్సివ్ సూప్రాన్యూక్లియర్ పాల్సీ, కోర్సాకోఫ్స్ సిండ్రోమ్, బిన్స్వాంగర్ రోగం, హెచ్ఐవి మరియు క్రూజ్‌ఫెల్ట్-జాకబ్ రోగం (సిజెడి) కూడా ఉన్నాయి. మల్టిపుల్ స్లిరాసిస్ ఉన్న వారిలో, మోటార్ న్యూరాన్ రోగం, పార్కిన్సన్ రోగం మరియు హంటింగ్‌టన్స్ రోగాలు కూడా డిమెన్షియా పెరగడానికి కారణమవుతాయి.

డిమెన్షియా లక్షణాలు ఏవి?

డిమెన్షియా అనేది పెరుగుతూ పోయేది. అంటే సమయం గడిచేకొద్దీ మెదడు యొక్క నిర్మాణం మరియు పనితనం పాడవుతుందన్నమాట. ఒక వ్యక్తి గుర్తుంచుకోవడం, అర్ధంచేసుకోవడం, తెలియజేయడం మరియు తర్కించడానికి చెందిన సామర్ధ్యాలు క్రమంగా క్షీణించిపోతాయి. డిమెన్షియా ఎంత త్వరగా పెరుగుతుందనేది ఒక్కో వ్యక్తిని బట్టి ఉంటుంది, ప్రతి వ్యక్తి వినూత్నం మరియు డిమెన్షియాకు వారివారి పద్ధతిప్రకారం ప్రభావితంమవుతారు.

ప్రజలు డిమెన్షియాకు ఎలా ప్రభావితమవుతారనేది చాలా అంశాలపై ఆధారపడి ఉంటుంది, శరీరాకృతి, భావోద్రేకాలను నియంత్రించుకోవడం మరియు వారికి లభించే సహాయాన్నిబట్టి ఉంటుంది. డిమెన్షియాను పలు స్థాయిలుగా చూడడం వలన రోగాన్ని సరిగ్గా అర్ధం చేసుకోవడానికి వీలవుతుంది, కాని ఇది రోగం యొక్క పురోగతిని అర్ధం చేసుకోవడానికి ఒక సాదనంగా ఉపయోగపడుతుంది కాని అందరికీ ఒకేలాంటి లక్షణాలు కన్పించవు.

ఈ లక్షణాలు ఏ స్థితిలోనైనా కన్పించవచ్చు, ఉదాహరణకి చివరి స్థితిలో కన్పిస్తుందన్న లక్షణం మధ్యస్థితిలోనే కన్పించవచ్చు. అలాగే, అన్ని స్థితులలోను తక్కువ, విలక్షణమైన వ్యవధులు ఏర్పడతాయని సంరక్షకులు గుర్తుంచుకోవాలి.

ఈ క్రింది వివరాలు అల్జీమర్స్ రోగం యొక్క ప్రారంభ, మధ్య మరియు చివరి స్థితులగురించి వివరిస్తుంది అలాగే ఇతర డిమెన్షియాలగురించికూడా క్లుప్తంగా చర్చిస్తుంది.

అల్జీమర్స్ వ్యాధి

ప్రారంభ స్థితి

ప్రారంభ స్థితిని తరచుగా అశ్రద్ధ చేస్తారు మరియు వృత్తి నిపుణులు, బంధువులు మరియు స్నేహితులు తప్పగా 'వృద్ధాప్యం' లేదా వయసు పెరగడం వలన సాధారణంగా జరిగే మార్పని తప్పగా అంచనా వేస్తారు. ఎందుచేతనంటే వ్యాధి ప్రారంభం చాలా నెమ్మదిగా ఉంటుంది, ఇది ఎప్పుడు మొదలవుతుందనేది కచ్చితంగా చెప్పడం కష్టం. ఆ వ్యక్తి:

- భాష పట్ల ఇబ్బంది పడుతున్నట్లు కన్పిస్తాడు
- జ్ఞాపకశక్తిలో చెప్పకోతగ్గ తగ్గుదల ప్రత్యేకంగా తక్కువ సమయము జ్ఞాపకశక్తి (Short term memory)
- సమయపాలనలో లోపం
- తెలిసిన ప్రదేశాలలో తప్పిపోవడం
- నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు పడడం
- చొరవ మరియు ప్రేరణ లేకపోవడం
- కృంగుబాటు మరియు కోపాలను ప్రదర్శించడం
- అలవాట్లు మరియు కార్యకలాపాలలో ఆసక్తి లేకపోవడం

మధ్యమ స్థితి

వ్యాధి ముదురుతున్నకొద్దీ, సమస్యలు స్పష్టం మరియు పరిమితంచేసేవిగా తయారవుతాయి. డిమెన్షియాతో ఉన్న వ్యక్తి రోజువారీ పనులలో ఇబ్బంది పడతాడు, మరియు:

- మరీ పరధ్యానంగా తయారవుతారు ముఖ్యంగా తాజా పరిణామాలు మరియు వ్యక్తుల పేర్లు మర్చిపోతారు.
- సమస్యలు లేకుండా ఒంటరిగా జీవించలేరు
- వంట, శుభ్రపరచడం లేదా షాపింగ్ చెయ్యలేరు
- ఇతరులపై విపరీతంగా ఆధారపడేలా తయారవుతారు
- వ్యక్తిగత పరిశుభ్రత, అంటే టాయిలెట్, స్నానం చెయ్యడం, మరియు బట్టలు వేసుకోవడంలో సహాయం అవసరమవుతుంది.
- మాట్లాడడంలో ఎక్కువ ఇబ్బంది అవుతుంది
- అటుఇటు తిరగడంలో ఇబ్బంది మరియు ఇతర ప్రవర్తనాపరమైన అసాధారణాలు
- ఇంటిలోను మరియు సమూహంలోను తప్పిపోతారు
- భ్రమలలో గడుపుతారు

చివరి స్థితి

ఈ స్థితి పూర్తిగా ఆధారపడే మరియు కదలికలేనివాటిలో ఒకటి. జ్ఞాపకశక్తి లోపాలు చాలా ప్రమాదకరమైనవి మరియు శరీరంకూడా వ్యాధికి గురవుతుంది. ఆ వ్యక్తి :

- తినడంలో ఇబ్బంది పడతారు
- బంధువులు, స్నేహితులు, మరియు తెలిసిన వస్తువులను గుర్తించలేరు
- సంఘటనలను అర్థం చేసుకోవడం మరియు వివరించడంలో ఇబ్బంది పడతారు
- ఇంటిలోనే దారి కనుగొనలేరు
- నడవడంలో ఇబ్బంది పడతారు
- మలమూత్ర విసర్జనలో నిగ్రహం పాటించలేరు
- బహిరంగంగా చెయ్యకూడనివి చేస్తారు
- చక్రాల కుర్చీ లేదా మంచానికి పరిమితమవుతారు

వాస్కులార్ డిమెన్షియా

వాస్కులార్ డిమెన్షియాతో ఉన్నవారికి లక్షణాలు కొంతకాలం నిలకడగా ఉండొచ్చు మరియు ఇంకొక స్ట్రోక్ కారణంగా అకస్మాత్తుగా పడిపోవచ్చు, కాని అల్జీమర్స్ వ్యాధితో ఉన్న అనేకమందికి లక్షణాలు నెమ్మదిగా పడిపోతాయి. కొన్నిసార్లు వ్యక్తులు అల్జీమర్స్ తో ఉన్నారా లేక డిమెన్షియాతో ఉన్నారా నిర్ధారించడం కష్టమైపోతుంది. కొంతమంది ఈ రెండిటి ప్రభావానికీ లోనయ్యే అవకాశం కూడా ఉన్నది.

ఫ్రోంటో టెంపోరల్ లోబ్ డిమెన్షియా (పిక్స్ వ్యాధి కలుపుకుని)

ప్రారంభ స్థితిలో జ్ఞాపకశక్తి ప్రభావితం కావచ్చు. అయితే, వేరే మార్పులు కూడా ఉండవచ్చు. ఉదాహరణకి, వ్యక్తి మరింత స్వార్థంతో మరియు భావోద్వేగం లేనట్లు కన్పించవచ్చు. వారు క్రూరంగా ప్రవర్తించవచ్చు, లేదా మరింత సులువుగా కోపం తెచ్చుకోవచ్చు. ఇతర లక్షణాలలో అవరోధం లేకపోవడం, సాప్రదాయబద్ధంగా ప్రవర్తించడం మరియు తీపి వస్తువులను ఇష్టపడడం ఉంటాయి. తర్వాత స్థాయిలలో లక్షణాలు ఎక్కువగా అల్జీమర్స్ రోగ లక్షణాలలాగే ఉంటాయి.

లూవీ బాడీలతో డిమెన్షియా

ప్రభావితమైన వారిలో సగం లేదా అంతకంటే ఎక్కువ మంది పార్కిన్సన్ వ్యాధిలోని నెమ్మదించడం లేదా కదలడం, బిగుసుకుపోవడం లేదా ట్రెమర్ గుర్తులు లేదా లక్షణాలను అనుభవిస్తారు. వారికి దూరాలను అంచనా వెయ్యడంలో ఇబ్బంది అవుతుంది మరియు ఎక్కువగా పడిపోతారు. ఈ డిమెన్షియాతో ఉన్న ప్రజలు ఎక్కువగా దృష్టికారకమైన భ్రమలకు లోనవుతారు. ఈ డిమెన్షియాతో ఉన్న వారి సామర్థ్యాలు తరచుగా ఎక్కువ తక్కువ అవుతూ ఉండడం సంరక్షకులకు అంతు చిక్కదు.

రోగనిర్ధారణ ఎందుకు ముఖ్యం?

డిమెన్షియాకు సరైన రోగనిర్ధారణ చాలా ముఖ్యం, ఇది అవసరం ఎందుచేతనంటే:

- చికిత్స చెయ్యగలిగిన డిమెన్షియాతో సమానమైన లక్షణాలు గల ఇతర రోగాలను గుర్తించి వాటిని నియమవిరుద్ధమైనవిగా నిర్ధారించడం. వీటిలో కృంగుబాటు, చెస్ట్ మరియు యూరినరీ ఇన్ఫెక్షన్, తీవ్రమైన మలబద్ధకం, విటమిన్ మరియు థైరాయిడ్ లోపాలు మరియు మెదడులో ట్యూమర్లు ఉండటం.
- సరియైన సలహాను, సమాచారాన్ని మరియు సహాయాన్ని పొందడం

- డిమెన్షియాతో ఉన్న వ్యక్తి మరియు సంరక్షకుడు భవిష్యత్తు ప్రణాళికలు వేసుకొనే వీలు కల్పించడం.

డిమెన్షియాకు కారణాన్ని కనుగొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది ఎందుచేతనంటే వివిధ డిమెన్షియాలకు చికిత్స చెయ్యడానికి మందులు అందుబాటులోకి వచ్చాయి.

రోగనిర్ధారణ చెయ్యడానికి సులువైన పరీక్ష ఏదీ లేదు. డిమెన్షియాకు రోగనిర్ధారణ చెయ్యడం, ముఖ్యంగా ప్రారంభ దశలో, ఇబ్బందితో కూడుకున్నది. రోగనిర్ధారణను ఒక దగ్గరి బంధువు లేదా స్నేహితుని నుండి వ్యక్తి సమస్య యొక్క చరిత్రను, దీనితోబాటు వ్యక్తి శారీరక మరియు మానసిక స్థితిని జాగ్రత్తగా గమనించడం ద్వారా కనుగొనవచ్చు.

డిమెన్షియాకు చికిత్సలు అందుబాటులో ఉన్నాయా?

డిమెన్షియాతో సంబంధంగల అసహనం మరియు కృంగుబాటు వంటి అనేక సమస్యలకు చికిత్స చెయ్యగలిగినా, ప్రస్తుతానికి డిమెన్షియాను నయం చేసే చికిత్స లేదు. అయితే డిమెన్షియాతో ఉన్న వ్యక్తికి మరియు సంరక్షకునిగా ఉన్న మీకు భారాన్ని తగ్గించడానికి చాలా చెయ్యవచ్చును. మరింత సమాచారం కొరకు మీ వైద్యుడిని, సామాజిక కార్యకర్త లేదా ఇతర ఆరోగ్య నిపుణుడిని సంప్రదించండి.
తక్కువ నుండి ఒక మోస్తరు స్థాయిలో అల్జీమర్స్ వ్యాధి ఉన్నవారికి మందులు అందుబాటులో ఉన్నాయి. ఈ మందులు పూర్తిగా నయం చెయ్యలేవుగాని కొంతమందిలో అల్జీమర్స్ వ్యాధి లక్షణాల పెరుగుదలను తాత్కాలికంగా తగ్గిస్తాయి. మరింత సమాచారం కొరకు మీ దగ్గరిలోని అల్జీమర్స్ అసోసియేషన్ లేదా వైద్యుడిని సంప్రదించండి.

డిమెన్షియాతో ఉన్న వ్యక్తితో నివసించడం మరియు సంరక్షణ

కొన్నిసార్లు సంరక్షణ చాలా కష్టం కావచ్చు. అయితే, పరిస్థితులను చక్కదిద్దడానికి కొన్ని మార్గాలున్నాయి. ఇతర సంరక్షకులకు సహాయపడిన కొన్ని చిట్కాలు ఇక్కడ ఉన్నాయి.

రోజువారీ పనులు చెయ్యండి కాని వస్తువులను సాధారణంగానే ఉంచండి

మీరు తీసుకోవలసిన నిర్ణయాలను క్రమబద్ధమైన రోజువారీ పనులు తగ్గిస్తాయి మరియు గందరగోళంగా ఉన్న జీవితాన్ని సక్రమంగా మరియు సరైన మార్గంలో పెడతాయి. డిమెన్షియాతో ఉన్న వ్యక్తికి రోజువారీ పనులు రక్షణనిస్తాయి. రోజువారీపనులు సహాయకారిగా ఉన్నాగాని, పనులను ఎంత సాధారణంగా ఉంచుకోగలిగితే అంత మంచిది. వారి పరిస్థితి ఎంత మారుతూ ఉంటే, మీరు వారితో ఇదివరకటిలా ఏలా ఉన్నారో అలా ప్రవర్తించాలి.

వ్యక్తి యొక్క స్వాతంత్ర్యాన్ని కాపాడండి

సాధ్యమైనంతవరకు వ్యక్తి స్వతంత్రంగా ఉండడం అవసరం. దీనివలన ఆత్మగౌరవం పెరిగి మీపై భారం తగ్గుతుంది.

వ్యక్తి గౌరవంగా ఉండడంలో సహాయపడండి

మీరు సంరక్షిస్తున్న వారు ఇప్పటికీ ఒక భావోద్వేగాలుగల వ్యక్తి అని గుర్తుంచుకోండి. మీరు మరియు ఇతరులు చెప్పేది మరియు చేసేది వారిని ఇబ్బంది పెట్టవచ్చు. ఆ వ్యక్తిని సంభాషణలో చేర్చకుండా అతని పరిస్థితిగురించి చర్చించవద్దు.

వ్యతిరేకించడాన్ని ఆపుచెయ్యండి

ఏవిధమైన వ్యతిరేకత అయినా మీకు మరియు మీరు సంరక్షిస్తున్న వ్యక్తికి ఇబ్బందికరం కావచ్చు. ఓటములవైపు దృష్టి మరల్చవద్దు మరియు పట్టించుకోకుండా ఉండవద్దు. బాధ పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. ఇది వ్యాధి మాత్రమే, వ్యక్తి యొక్క పొరపాటుకాదని గుర్తుంచుకోండి.

చెయ్యవలసిని సులభతరం చేసుకోండి

డిమెన్షియాతో ఉన్న వ్యక్తికోసం చెయ్యవలసినవాటిని సులభతరం చెయ్యండి. మరీ ఎక్కువ ఎంపికలు చేసుకోవద్దు. ఉదాహరణకి, వ్యాధి ప్రారంభ దశలో, వ్యక్తి తన వస్త్రధారణ తనే చేసుకోగలరు కాని వ్యాధి ముదురుతున్నకొలదీ మీరు పూర్తిగా సహాయం చెయ్యవలసి వస్తుంది.

చతురతను పాటించండి

డిమెన్షియాతో ఉన్న వ్యక్తితో కలిసి నవ్వండి. హాస్యం వత్తిడిని బాగా తగ్గిస్తుంది.

రక్షణకు ప్రాధాన్యమివ్వండి

శారీరక సహకారం మరియు జ్ఞాపకశక్తి లోపించడం వలన గాయాలయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి మీ ఇంటిని సాధ్యమైనంత సురక్షితంగా ఉంచుకోవాలి.

వ్యాయామానికి మరియు ఆరోగ్యానికి ప్రొత్సాహమివ్వండి

చాలా సందర్భాలలో, వ్యక్తి యొక్క శారీరక మరియు మానసిక పరిస్థితిని మెరుగుపరచవలసిన అవసరం ఉంటుంది. వ్యాయామం అనేది ఎంతవరకు అవసరమో అతని పరిస్థితిని బట్టి ఉంటుంది. సలహా కోసం మీ వైద్యుడిని సంప్రదించండి.

వ్యక్తిలో ఉన్న సామర్థ్యాలను ఉత్తమంగా తయారు చెయ్యండి

ప్రణాళికాబద్ధమైన పనులు మనిషిలోని ఆత్మగౌరవాన్ని పెంచుతాయి మరియు జీవితానికి ఒక అర్థాన్ని చేకూరుస్తాయి. ఒకప్పుడు ఒక సంసారిగా, తోటమాలీగా, వైద్యునిగా లేదా వ్యాపారవేత్తగా ఉన్న వ్యక్తి అతని గత వృత్తికి సంబంధించిన సామర్థ్యాలను నిర్వహించడంద్వారా ఎంతో ఆత్మసంతృప్తిని పొందుతాడు. గుర్తుంచుకోండి, అయితే, డిమెన్షియా పెరుగుతూ పోయేదికాబట్టి, వ్యక్తి యొక్క ఇష్టాయిష్టాలు సమయానుసారంగా మారుతాయి. దీనికి మీరు, ఒక సంరక్షకునిగా గమనిస్తూ మరియు ప్రణాళికలలో మార్పులు చేస్తూ పోవాలి.

సమాచార సంబంధాలను కొనసాగించండి

వ్యాధి పెరిగే కొద్దీ, మీకు మరియు ఆ వ్యక్తికి మధ్య సమాచార సంబంధం మరింత కష్టతరం కావచ్చు. ఒకవేళ మీరు:

- ఆ వ్యక్తి కంటిచూపు మరియు వినికిడి (ఉదాహరణకు కళ్లజోడు ప్రిస్క్రిప్షన్ ఇకపై సరిపడనిది కావచ్చు, లేదా వినికిడి మిషను సరగ్గా పనిచేస్తుండకపోవచ్చు) వంటి ఇంద్రియాలు క్షీణించకుండా చూసుకుంటే.
- స్పష్టంగా, నెమ్మదిగా, ముఖాముఖి మరియు కంటికి సమాన స్థాయిలో మాట్లాడితే

- ఆ వ్యక్తికి సౌకర్యంగా అనిపిస్తే ఆప్యాయతను చూపించడం ద్వారా ప్రేమ మరియు ఆర్ద్రతను చూపిస్తే
- ఆ వ్యక్తి శరీరభాషపై శ్రద్ధ చూపి, భాష బలహీనపడిన వారితో సైగల ద్వారా మాట్లాడితే
- మీ స్వంత శరీర భాషను గుర్తించగలిగితే
- గుర్తు చెయ్యడం లేదా పదాలు అందించడం, మార్గదర్శకత మరియు చేసి చూపించడంలో ఏది చేస్తే ఆ వ్యక్తికి బాగా అర్థం అవుతుందో కనుక్కుంటే
- మాట్లాడే ముందు ఆ వ్యక్తి శ్రద్ధ మీపై ఉండేలా చూసుకుంటే

  అది సహాయకరంగా ఉంటుంది.

జ్ఞాపకశక్తి ఉపకరణాలను ఉపయోగించండి

డిమెన్షియా ప్రారంభ దశలలో, ఆ వ్యక్తి గుర్తు తెచ్చుకోవడానికి జ్ఞాపకశక్తి ఉపకరణాలు సహాయపడగలవు మరియు అవి గందరగోళాన్ని నివారించడంలో సహాయపడగలవు. ఈ క్రిందివి విజయవంతమైన ఉదాహరణలు:

- ఆ వ్యక్తి ఎవరు ఏమిటి అని గుర్తు పట్టడానికి వీలుగా పెద్దగా స్పష్టంగా లేబుల్ చెయ్యబడ్డ బంధువుల చిత్రాలను ప్రదర్శించడం
- గదుల తలుపులపై మాటలు మరియు విశిష్టమైన ముదురు రంగులతో లేబుల్ చెయ్యండం

డిమెన్షియా తర్వాతి దశలలో జ్ఞాపకశక్తి ఉపకరణాలు అంతగా ఉపయోగకరం కావు.

డిమెన్షియాని నిర్వహించడంలో

ఆచరణయోగ్యమైన చిట్కాలు

సంరక్షకుల అనుభవాలనుండి ఈ క్రింది సూచనలు తీసుకోబడ్డాయి. వీటిలో కొన్ని కొనసాగించడం మీకు కష్టం అనిపించవచ్చు. గుర్తుంచుకోండి, ఎవరూ ప్రావీణ్యులు కారు. సంరక్షకుడైన మీరు మాత్రమే అత్యుత్తమంగా చెయ్యగలరు.

స్నానం చెయ్యడం మరియు వ్యక్తిగత పరిశుభ్రత

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి స్నానం చెయ్యడం మర్చిపోవచ్చు, లేదా ఆ అవసరాన్ని ఇకపై గుర్తించకపోవచ్చు, లేదా ఏం చెయ్యాలో మర్చిపోయి ఉండవచ్చు. ఇటువంటి పరిస్థితిలో సహాయం అందిస్తున్నప్పుడు ఆ వ్యక్తి యొక్క హుందాతనాన్ని గౌరవించడం ముఖ్యం.

సూచనలు:

- ఆ వ్యక్తి స్నానపు అలవాట్లను వీలైనంతగా ఇంతకుముందులాగే కొనసాగించండి
- స్నానం చెయ్యడం ఒక ఆహ్లాదకరమైన మరియు విశ్రాంతిదాయకంగా ఉండేటట్లు ప్రయత్నించండి
- స్నానం చెయ్యడం కంటే షవర్ సులభం కావచ్చు కాని ఆ వ్యక్తికి షవర్ అలవాటు లేకపోతే అది ప్రమాదకరంగా అనిపించవచ్చు
- ఆ వ్యక్తి స్నానం చెయ్యడానికి నిరాకరిస్తే, మానసిక స్థితి మారినప్పుడు, కొంచెం సేపు తర్వాత మళ్లీ ప్రయత్నించండి.
- రోజువారీగా పళ్లు తోముకుంటున్నారో లేదో పరిశీలించండి
- సహాయం లేకుండా ఆ వ్యక్తి చెయ్యగలిగినంత చెయ్యనివ్వండి
- ఆ వ్యక్తి కలవరపాటుకు గురయినట్లుగా అనిపిస్తే, స్నానం చేయిస్తున్నప్పుడు శరీర భాగాలు కప్పి ఉంచడం సహాయకారిగా ఉంటుంది.
- రక్షణ గురించి ఆలోచించండి. సపోర్ట్ రెయిల్ గన్స్, జారిపోని మ్యాట్ లేదా ఒక అధిక కుర్చీ వంటి గట్టి వస్తువులు పట్టుకోవడానికి ఆసరాగా ఉంటాయి

- స్నానం చెయ్యడం ఎల్లప్పుడూ సమస్యాత్మకం, నిలబడి చెయ్యడం మంచిది
- ఈ విధంగా సహాయం చెయ్యడం మీకు ఎప్పుడూ సమస్యగా ఉంటే, అది చెయ్యడానికి ఇంకొకరిని చూడండి.

బట్టలు వేసుకోవడం

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి తరచుగా బట్టలు ఎలా వేసుకోవాలో మర్చిపోతుంటాడు మరియు బట్టలు మార్చుకునే అవసరాన్ని గుర్తించకపోవచ్చు. డిమెన్షియాతో ఉన్న ప్రజలు కొన్నిసార్లు అసమంజసమైన బట్టలతో జనం ముందు కనబడతారు.

సూచనలు:

- వాళ్లు వేసుకోవలసిన బట్టలు ఒక క్రమంలో పెట్టండి
- క్లిష్టతరంగా కట్టుకోవలసిన బట్టలను పెట్టకండి
- వీలైనంతవరకు స్వతంత్రంగా బట్టలు వేసుకోవడాన్ని ప్రోత్సహించండి
- అవసరమైతే మళ్లీ మళ్లీ చెయ్యండి
- జారిపోని రబ్బర్ సోల్ ఉన్న చెప్పులు వాడండి

మరుగుదొడ్డి వాడడం మరియు నిగ్రహం కోల్పోవడం

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి మరుగుదొడ్డికి ఎప్పుడు వెళ్లాలో, మరుగుదొడ్డి ఎక్కడ ఉందో లేదా మరుగుదొడ్లో ఏం చెయ్యాలో గుర్తించే సామర్థ్యం కోల్పోవచ్చు.

సూచనలు:

- మరుగుదొడ్డికి వెళ్లడానికి ఒక కాలసూచి తయారు చెయ్యండి
- ముదురు రంగులు మరియు పెద్ద అక్షరాలను ఉపయోగించడం ద్వారా మరుగుదొడ్డి తలుపును మరింత స్పష్టంగా తయారు చెయ్యండి
- సులభంగా తెలుసుకోవడానికి వీలుగా మరుగుదొడ్డి తలుపు తెరిచి ఉంచండి
- బట్టలు సులభంగా విప్పడానికి వీలుగా ఉండేలా చూడండి
- పడుకునే ముందు ద్రవాలు తీసుకోవడం పరిమితిలో ఉంచండి

- ఛాంబర్ పాట్ లేదా కమ్మోడ్ పక్కకి దగ్గరగా ఉంచడం ఉపయోగకరం
- వృత్తినిపుణుల సలహా తీసుకోండి

వంట

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి, మధ్య దశలలో వంట చేసే సామర్థ్యం కోల్పోవచ్చు. దీనివల్ల గంభీర సమస్యలు రావచ్చు. ఆ వ్యక్తి ఒంటరిగా నివసిస్తుంటే, గాయం అయ్యే ప్రమాదావకాశం ఎక్కువగా ఉంటుంది. శారీరక సహకారం తక్కువగా ఉండడంవల్ల కాలడం లేదా తెగడానికి దారితియ్యవచ్చు.

సూచనలు:

- ఆ వ్యక్తి తన వంట ఎంత బాగా చేసుకోగలడో అంచనా వెయ్యండి
- వంటను ఒక పంచుకునే కార్యకలాపంగా ఆస్వాదించండి
- రక్షణ పరికరాలను ఏర్పాటు చెయ్యండి, ఉదాహరణకు గ్యాస్ నుండి ఎలక్ట్రిసిటీకి మారండి
- పదునైన వంటపాత్రలను తొలగించండి
- భోజనం లేదా భోజనం సేవ అందించండి మరియు సరిపడునంత పోషక విలువలు కలిగిన ఆహారం తినేటట్లు చూడడానికి ప్రయత్నించండి

తినడం

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి వారు తిన్నారో లేదో లేదా గిన్నెలు ఎలా ఉపయోగించాలో తరచుగా మర్చిపోతుంటారు. డిమెన్షియా తర్వాతి దశలలో ఆ వ్యక్తికి తినపించవలసి రావచ్చు. సరిగ్గా నమలలేకపోవడం లేదా మింగలేకపోవడం వంటి శారీరక సమస్యలు ఉత్పన్నం కావచ్చు.

సూచనలు:

- మీరు ఆవ్యక్తికి ఎలా తినాలో గుర్తు చెయ్యవలసి రావచ్చు
- వేళ్లతో తినే ఆహారం ఉపయోగించండి అది నిర్వహించడం సులభం మరియు చిందరవందర కాదు

- గొంతు పట్టెయ్యడాన్ని నివారించడానికి ఆహారాన్ని చిన్న చిన్న ముక్కలుగా చెయ్యండి. వ్యాధి ముదిరిన దశలలో, ఆహారాన్ని మెత్తగా చెయ్యడం లేదా ద్రవరూపంలో ఇవ్వడం అవసరపడవచ్చు.
- ఆ వ్యక్తికి నెమ్మదిగా తినమని గుర్తు చెయ్యండి
- ఆ వ్యక్తి వేడిగా ఉందా లేదా చల్లగా ఉందా తెలుసుకోలేకపోవచ్చని మరియు వేడి ఆహారం లేదా ద్రవాలవల్ల వారి నోరు కాల్చుకోవచ్చని గుర్తుంచుకోండి.
- ఆ వ్యక్కికి మింగడంలో ఇబ్బందిగా ఉన్నప్పుడు, మింగడానికి ప్రేరేపించే పద్ధతులు నేర్చుకోవడం కోసం మీ వైద్యుడిని సంప్రదించండి.
- ఆహారంలో ఒక భాగం ఒకసారి వడ్డించండి

వాహనం నడపడం

నిర్ణయం తీసుకోవడం బలహీనపడడం మరియు ప్రతిస్పందనలు మందగిస్తాయి కాబట్టి డిమెన్షియాతో ఉన్న వ్యక్తి వాహనం నడపడం ప్రమాదకరం కావచ్చు.

సూచనలు:

- ఆ విషయాన్ని వ్యక్తితో జాగ్రత్తగా చర్చించండి
- తగువిధమనై ప్రజా రవాణా పద్ధతులను ఉపయోగించమని సూచించండి
- మీరు ఆ వ్యక్తిని వాహనం నడపడంనుండి నివారించలేకపోతే, మీ వైద్యుడు లేదా డ్రైవర్స్ లైసెన్స్ ఇచ్చే అధికారులను సంప్రదించడం అవసరం

ఆల్కహాల్ మరియు సిగరెట్లు

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి, మందుతో అది తీవ్రమైన సమస్యలు కలిగించకపోతే, మధ్యస్తంగా ఆల్కహాల్ తాగడం వల్ల సమస్య లేదు. కాలిపోవడం మరియు ఆరోగ్యం చెడిపోయే ప్రమాదావకాశం కారణంగా సిగరెట్లు పెద్ద అపాయం ఉంటుంది.

సూచనలు:

- ఆ వ్యక్తి ధూమపానం చేస్తున్నప్పుడు పర్యవేక్షించండి లేదా ఒక వైద్యుడి సలహా మేరకు మొత్తానికి ధూమపానాన్ని నిరుత్సాహపరచండి
- ఆల్కహాల్ మరియు మందు తీసుకునే మోతాదును మీ వైద్యుడితో పరిశీలించండి

నిద్రపోవడంలో ఇబ్బంది

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి రాత్రిపూట అవిశ్రాంతిగా ఉండవచ్చు మరియు కుటుంబం నిద్ర చెడగొట్టవచ్చు. ఒక సంరక్షకుడిగా ఇది మీకు సహనం కోల్పోయే సమస్య కావచ్చు.

సూచనలు:

- పగటిపూట నిద్రపోకుండా నిరుత్సాహపరచడానికి ప్రయత్నించండి.
- ప్రతిరోజు ఎక్కువదూరం నడవడం, మరియు మరింత పగటిపూట శారీరక కార్యకలాపానికి ప్రయత్నించండి.
- పడుకునే సమయంలో ఆ వ్యక్తిని వీలైనంతవరకు సౌకర్యవంతంగా ఉంచడానికి ప్రయత్నించండి

మళ్లీ మళ్లీ చేసే ప్రవర్తన

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి అప్పుడే తను ఏం చెప్పాడో తర్వాతి క్షణంలోనే మర్చిపోవచ్చు, దీనివల్ల మళ్లీ మళ్లీ ప్రశ్నలు అడగడం మరియు పనులు చెయ్యడం చేస్తారు

సూచనలు:

- ఇంకొకటి చూడమని, వినమని లేదా చెయ్యమని చెప్పడం ద్వారా డిమెన్షియాతో ఉన్న వ్యక్తి దృష్టి మరల్చడానికి ప్రయత్నించండి
- మామూలుగా అడిగే ప్రశ్నలకు సమాధానాలు వ్రాసి పెట్టండి
- ఆ వ్యక్తికి సమంజసమైతే కౌగిలించుకోండి మరియు ఆప్యాయతతో తిరిగి భరోసా ఇవ్వండి.

వెంట వెంట తిరగడం

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి మీమీద మరీ ఎక్కువగా ఆధారపడవచ్చు మరియు అన్నిచోట్లకు మిమ్మల్ని అనుసరించవచ్చు. ఇది ఆశాభంగంగా అనిపించవచ్చు, నివారించడం కష్టం కావచ్చు,

మరియు మీ ఏకాంతాన్ని హరించవచ్చు. ఆ వ్యక్తి అభద్రతాభావం మరియు మీరు వెళుతున్నప్పుడు మీరు తిరిగి రారనే భయం వల్ల ఈ విధంగా ప్రవర్తించవచ్చు.

సూచనలు:

- మీరు వెళ్లిపోతున్నప్పుడు ఆమె/అతని దృష్టిని ఆకర్షించడానికి ఇంకొకటి ఏమైనా ఇవ్వండి
- మీకు కొంత ఏకాంతం ఇవ్వడం కోసం మీరు ఒక నర్స్ ని పిలిపించుకోవచ్చు.

వస్తువులు పోగొట్టుకోవడం మరియు దొంగతనం అంటగట్టడం

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి వస్తువులు ఎక్కడ పెట్టారో తరచుగా మర్చిపోవచ్చు. కొన్ని సందర్భాలలో వారు మిమ్మల్ని మరియు ఇతరులను కనబడని వస్తువులు తీసుకున్నట్లుగా నేరారోపణ చెయ్యవచ్చు. అభద్రతాభావం మరియు నియంత్రణ మరియు జ్ఞాపకశక్తి కోల్పోవడం కారణంగా ఈ ప్రవర్తనలు కలగవచ్చు.

సూచనలు:

- ఆ వ్యక్తికి ఇష్టమైన దాక్కునే స్థలం ఉందేమో కనుక్కోండి
- ముఖ్యమైన వస్తువులను ఉదా. తాళాలను మళ్లీ అదే స్థలంలో పెడుతూ ఉండండి
- చెత్తబట్టలు ఖాళీ చేసేముందు పరిశీలించండి
- ఆ వ్యక్తి నేరారోపణకు జాగ్రత్తగా స్పందించండి కాని ఆత్మరక్షణగా కాదు
- ఆ వస్తువు పోయినట్లుగా ఆ వ్యక్తితో అంగీకరించండి మరియు వెతకడంలో సహాయం చెయ్యండి

భ్రమలు మరియు భ్రాంతులు

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి భ్రమలు లేదా భ్రాంతులను అనుభవించడం అసాధారణం కాదు. భ్రమ అనేది ఒక తప్పు నమ్మకం ఏర్పడిపోవడం. ఉదాహరణకు, సంరక్షకుడినుండి తనకు హాని కలుగుతుందనే భయాన్ని నమ్ముతూ ఉండవచ్చు. డిమెన్షియాతో ఉన్న వ్యక్తికి భ్రమ చాలావరకు నిజమైనది మరియు దీనివల్ల భయం కలుగుతుంది, మరియు ఆందోళనకరమైన స్వయం-రక్షణ ప్రవర్తనలకు దారితియ్యవచ్చు.

ఆ వ్యక్తి భ్రాంతులను అనుభవిస్తుంటే, అతను/ఆమె అక్కడ లేని వస్తువులను చూడవచ్చు లేదా వినవచ్చు. ఉదాహరణకు మంచం కాళ్లదగ్గర బొమ్మలు లేదా గదిలో మనుషులు మాట్లాడుకుంటున్నట్లు ఉండవచ్చు.

సూచనలు:

- ఏమి చూశారు లేదా విన్నారు అన్నదాని చెల్లుబాటుపై ఆ వ్యక్తితో వాదించకండి.
- ఆ వ్యక్తి భయపడిపోయినప్పుడు ఆసరా ఇవ్వడానికి ప్రయత్నించండి. మీరు లోగొంతుకతో మాట్లాడడం మరియు చేతిని జాగ్రత్తగా పట్టుకోవడం సౌకర్యంగా అనిపించవచ్చు.
- గదిలో ఉన్న నిజమైన వస్తువుపైపు దృష్టిని ఆకర్షించేలా ఆ వ్యక్తి ధ్యాస మళ్లించండి
- వాడుతున్న మందుల గురించి మీ వైద్యుడితో మాట్లాడండి, అవి సమస్యకు తోడవుతూ ఉండవచ్చు.

లైంగిక సంబంధాలు

అల్జీమర్స్ వ్యాధి సాధారణంగా లైంగిక సంబంధాలపై ప్రభావం చూపదు కాని వ్యక్తి వైఖరి మారవచ్చు. జాగ్రత్తగా కౌగిలించుకోవడం మరియు పట్టుకోవడం ఇద్దరికీ సంతృప్తికరంగా ఉంటుంది మరియు ఆ వ్యక్తి మరింత దగ్గరితనం కావాలనుకుంటున్నాడో లేదో తెలుసుకోగలుగుతారు. సహనంగా ఉండడం తెలివైన పని. ఆ వ్యక్తి ఇంతకుముందులాగా ప్రతిస్పందించక పోవచ్చు లేదా ఆసక్తి కోల్పోయినట్లుగా అనిపించవచ్చు. కొన్ని జంటలలో, లైంగిక దగ్గరితనం వారి సంబంధంలో సంతృప్తికరంగా ఉండడం కొనసాగవచ్చు.

వ్యతిరేకంగా కూడా జరగవచ్చు. ఆ వ్యక్తి సెక్స్ అత్యధికంగా కోరవచ్చు, లేదా మీకు అసౌకర్యంగా అనిపించే రీతిలో ప్రవర్తించవచ్చు. వేరుగా పడుకునే అవసరం లేదా కోరిక కలగడం గురించి మీకు తప్పుచేసిన భావం కలగవచ్చు.

సూచనలు:

- మీరు నమ్మే ఇతర సంరక్షకులు లేదా వృత్తి నిపుణులనుండి సహాయం కోరండి

- కొన్ని దేశాలలో ఈ విషయంలో మానసిక వైద్యులు, సామాజిక కార్యకర్తలు లేదా సలహా మరియు మార్గదర్శకాలను ఇవ్వగల సలహాదారులవంటి ప్రత్యేక నైపుణ్యాలు ఉన్న ప్రజలు ఉంటారు. వారిని సంప్రదించవచ్చు.
- ఈ విషయాలు మరియు సంబంధిత సమస్యలు, వాటిని అర్థం చేసుకుని మీకు సహాయం చెయ్యడానికి శిక్షణ పొందిన వృత్తి నిపుణులతో చర్చించడానికి భయపడకండి.

అసమంజసమైన లైంగిక ప్రవర్తన

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి అసమంజసమైన లైంగిక ప్రవర్తన ప్రదర్శించవచ్చు, కాని అది అరుదుగా జరుగుతుంది. ఈ ప్రవర్తనలో ఇతరుల ముందు బట్టలు విప్పడం, జననాంగాలు సర్దుకోవడం లేదా ఇతరులను అసమంజసమైన పద్ధతిలో ముట్టుకోవడం

సూచనలు:

- ఆ ప్రవర్తనకు అతిగా ప్రతిస్పందించకుండా ఉండడానికి ప్రయత్నించండి, అది వ్యాధి ప్రభావం వల్ల అని గుర్తుంచుకోండి.
- ఆ వ్యక్తి దృష్టిని మరొక కార్యకలాపానికి మళ్లించండానికి ప్రయత్నించండి
- ఆ వ్యక్తి బట్టలు విప్పుతుంటే, ఆ ప్రవర్తనను జాగ్రత్తగా నిరుత్సాహపరచండి మరియు దృష్టి మరల్చడానికి ప్రయత్నించండి
- అది కొనసాగుతూ ఇబ్బందికరంగా ఉంటే, వృత్తి నిపుణుడినుండి సహాయం కోరండి

అటూ ఇటూ తిరగడం

ఇది మీరు సంబాళించవలసిన అవసరం ఉన్న చింతాజనకమైన సమస్య. డిమెన్షియాతో ఉన్న వారు ఇంటి చుట్టూ తిరుగుతారు లేదా ఇల్లు వదిలి వెళ్లి పోతారు మరియు ఇరుగు పొరుగున తిరుగుతూ ఉంటారు. వారు తప్పిపోవచ్చు. డిమెన్షియాతో ఉన్న వ్యక్తి జనంలో బయట ఒంటరిగా ఉన్నప్పుడు రక్షణ ప్రధాన సమస్య.

సూచనలు:

- ఆ వ్యక్తి గుర్తింపుకు సంబంధించిన ఏదో ఒక పత్రం వెంట ఉండేలా చూడండి

- మీ ఇల్లు సురక్షితంగా ఉండేలా మరియు మీ ఇంట్లో ఆవ్యక్తి సురక్షితం మరియు మీకు తెలియకుండా వెళ్లిపోకుండా చూడండి.
- ఆ వ్యక్తి కనబడినప్పుడు, కోపం చూపించడం మానండి. అమోదం మరియు ప్రేమతో నెమ్మదిగా మాట్లాడండి.
- ఆ వ్యక్తి తప్పిపోయి మీరు తప్పనిసరిగా ఇతరుల సహాయం అడగవలసి వచ్చినప్పుడు తాజా ఫోటో

  ఒకటి ఉంచడం సహాయ పడుతుంది.

హింస మరియు దురాక్రమణ

ఎప్పటికప్పుడు, ఆ వ్యక్తి కోపంగా, దుడుకుగా లేదా హింసాత్మకంగా ఉండవచ్చు. ఇది సామాజిక నియంత్రణ లేదా నిర్ణయం తీసుకునే శక్తి కోల్పోవడం, సురక్షితంగా నకారాత్మక భావాలను వెల్లడించే సామర్థ్యం కోల్పోవడం మరియు ఇతరుల చర్యలు మరియు సామర్థ్యాలను అర్థం చేసుకునే సామర్థ్యం కోల్పోవడం వంటి అనేక కారణాల వల్ల జరగవచ్చు. ఇది ఒక సంరక్షకుడిగా తట్టుకోలేని అత్యంత ఇబ్బందికరమైన విషయం.

సూచనలు:

- నెమ్మదిగా ఉండండి, భయం లేదా హెచ్చరికలు చూపకండా ఉండడానికి ప్రయత్నించండి
- నెమ్మదిగా ఉండే కార్యకలాపానికి ఆ వ్యక్తి దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చెయ్యండి
- ఆ వ్యక్తికి మరింత సమయం ఇవ్వండి
- ఆ ప్రతిస్పందనకి కారణం కనుక్కోండి మరియు భవిష్యత్తులో మళ్లీ జరగకుండా చూడండి
- తరచుగా హింస జరుగుతుంటే, మీరు సహాయం కోరవలసిన అవసరం ఉంది. సహాయానికి మరొకరితో మాట్లాడండి మరియు మీ వైద్యుడితో ఆ వ్యక్తిని సంబాళించడం గురించి మాట్లాడండి.

కృంగుబాటు మరియు ఆతృత

డిమెన్షియాతో ఉన్న వ్యక్తి కృంగుబాటును అనుభవించవచ్చు మరియు బాధగా, కోల్పోయినట్లుగా ఉండవచ్చు మరియు నెమ్మదిగా మాట్లాడడం పనులు చెయ్యడం ఆలోచించడం చెయ్యవచ్చు. ఇది రోజువారీ కార్యకలాపాలపై మరియు ఆహారంలో ఆసక్తిపై ప్రభావం చూపవచ్చు.

సూచనలు:

- సహాయం చెయ్యగల లేదా ఒక కౌన్సిలర్, సైకాలజిస్ట్ లేదా సైకియాట్రిస్ట్ కి రెఫర్ చెయ్యగల మీ వైద్యుడితో మాట్లాడండి.
- ఆ వ్యక్తికి మరింత ప్రేమ మరియు ఆసరా ఇవ్వండి
- ఆ వ్యక్తి కృంగుబాటునుండి వేగంగా కోలుకోవాలని ఆశించకండి

సంరక్షణలో వ్యక్తిగత మరియు భావోద్వేగ ఒత్తిడి

ఈ వ్యాధి, డిమెన్షియాతో ఉన్న వ్యక్తిపైనే కాకుండా, కుటుంబమంతటిపై ప్రభావం చూపుతుంది. సంరక్షకుడైన మీపై అత్యధిక భారం పడుతుంది. డిమెన్షియాతో ఉన్న వ్యక్తిని సంరక్షించడంలో అనేక వ్యక్తిగత మరియు భావోద్వేగ ఒత్తిడులు ఉన్నాయి మరియు మీరు భవిష్యత్తులో వ్యాధి పెరుగుతున్నకొద్దీ ఎదుర్కోవలసిన సమస్యల నివారణకు ప్రణాళిక వేసుకోవడం అవసరం. మీ భావాలను అర్ధంచేసుకోవడం ఆ వ్యక్తి సమస్యలను మరియు మీ స్వంత సమస్యలను విజయవంతంగా ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. మీరు అనుభవించగల భావాలలో కొన్నిటిలో విచారం, అపరాధభావం, కలవరపాటు మరియు ఒంటరితనం ఉంటాయి.

విచారం

నష్టాన్ని అనుభవించిన వారికి ఇది ఒక సహజమైన ప్రతిస్పందన. డిమెన్షియా కారణంగా మీరు ఒక సహచరుని, స్నేహితుని లేదా కన్నవారిని కోల్పోయినట్లుగా మీకు అనుభూతి కలగవచ్చు మరియు ఆ వ్యక్తిని తలచుకుని మీరు బాధపడవచ్చు. మీరు సర్దుకున్నట్లుగా అనుకున్నప్పుడే, మళ్లీ ఆ వ్యక్తి మారిపోతారు. ఆ వ్యక్తి మిమ్మల్ని ఇకమీదట గుర్తించకపోయినప్పుడు అది మరింత బాధాకరం, జీవితం కొనసాగించడానికి ఒక సహాయ బృందంలో చేరడం అత్యుత్తమ మార్గమని చాలా మంది సంరక్షకులు భావించారు.

అపరాధ భావం

ఆ వ్యక్తి ప్రవర్తన, కారణంగా కలవరపాటుగా అనిపించడం వ్యక్తి పట్ల కోపంగా అనిపించడానికి లేదా ఇకపై కొనసాగించడం సాధ్యం కాదని అనిపించడం చాలా సాధారణం. ఆ వ్యక్తిని ఒక నర్సింగ్ హోమ్ లో చేర్పించాలని ఆలోచించినందుకు మీకు అపరాధ భావం కలగవచ్చు. ఈ భావాల గురించి ఇతర సంరక్షకులు మరియు స్నేహితులతో మాట్లాడడం సహాయకారిగా ఉండవచ్చు.

కోపం

మీ కోపం మిశ్రమం కావచ్చు. అది పరిస్థితులను అనుసరించి ఆ వ్యక్తిపై, మీపై, వైద్యుడిపై లేదా పరిస్థితిపై ప్రదర్శితమవవచ్చు. మీ కోపం వ్యాధి ఫలితంగా ఉన్న ఆ వ్యక్తి ప్రవర్తనపైన లేక ఆ వ్యక్తిపైన అన్న తేడా చూపించడం చాలా ముఖ్యం. స్నేహితులు, కుటుంబం లేదా ఒక సహాయ బృందంనుండి సహాయం తీసుకోండి. కొన్నిసార్లు ప్రజలు ఎంత కోపంగా ఉంటారంటే వారు సంరక్షించే వ్యక్తినే గాయపరిచేటంత కోపంగా ఉంటారు. మీకు ఈ విధంగా అనిపిస్తే, మీరు తప్పనిసరిగా వృత్తినిపుణుల సహాయం తీసుకోవాలి.

బిల్లులు చెల్లించడం, ఇంటినిర్వహణ, వంట ఆ వ్యక్తి బాధ్యతలు మీరు తీసుకోవడం మీరు గమనిస్తారు. ఈ పెరిగిన బాధ్యతల వల్ల చాలా ఒత్తిడి కలగవచ్చు. మీ భావాల గురించి ఇతర కుటుంబ సభ్యులు లేదా వృత్తి నిపుణులతో మాట్లాడడం సహాయకారిగా ఉండవచ్చు.

కలవరపాటు

ఆ వ్యక్తి బహిరంగంగా అసమంజసమైన ప్రవర్తన ప్రదర్శించినప్పుడు మీకు కలవరపాటుగా అనిపించవచ్చు. అదే సంఘటనలు అనుభవిస్తున్న ఇతర సంరక్షకులతో పంచుకోవడం వల్ల ఈ కలవరపాటు కొంత తగ్గవచ్చు. అనారోగ్యం గురించి స్నేహితులు మరియు ఇరుగు పొరుగువారికి వివరించడంలో కూడా ఇది సహాయపడుతుంది, దానితో వారు ఆ వ్యక్తి ప్రవర్తనను మెరుగ్గా అర్థం చేసుకుంటారు.

ఒంటరితనం

ఎక్కువమంది సంరక్షకులు డిమెన్షియాతో ఉన్న వ్యక్తితో ఇంటికే పరిమితమవుతారు మరియు సమాజంనుండి ఉపసంహరించుకుంటారు. ఒక సంరక్షకుడిగా మీరు ఒంటరిగా ఉండవచ్చు, ఆ వ్యక్తితో సహచర్యం కోల్పోయి ఉండవచ్చు మరియు ఒక సంరక్షకుడిగా ఉన్న బాధ్యతల కారణంగా ఇతర సాంఘిక సంపర్కాలను కోల్పోయి ఉండవచ్చు. ఒంటరితనం వల్ల సంరక్షణ సమస్యలు ఎదుర్కోవడం కష్టం కావచ్చు. స్నేహాన్ని కొనసాగించడం మరియు సాంఘిక సంపర్కాలను ఉంచుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం సహాయకారిగా ఉంటుంది.

మిమ్మల్ని మీరు సంరక్షించుకోవడం

కుటుంబం

కొంతమంది సంరక్షకులకు కుటుంబమే పెద్ద సహాయకారి. ఇతరులకు కుటుంబమే ఆందోళనకు అతి పెద్ద కారకం. ఇతర కుటుంబ సభ్యుల నుండి, వారు అందుబాటులో ఉంటే, సహాయం తీసుకోవడం మరియు మీరు స్వయంగా సంరక్షించడం అనే భారం మొయ్యకుండా ఉండడం ముఖ్యం. మీ కుటుంబ సభ్యులు సహాయం చెయ్యని కారణంగా మీరు ఆందోళనగా ఉంటే, లేదా ఒక సంరక్షకుడిగా మీకు సమస్యాత్మకంగా ఉన్నా కూడా, ఆ వ్యక్తి సంరక్షణ గురించి చర్చించడానికి ఒక కుటుంబ సమావేశం ఏర్పాటు చెయ్యడం సహాయకారిగా ఉంటుంది.

మీ సమస్యలను పంచుకోండి

మీ సంరక్షణ అనుభవాల గురించి మీ భావాలను ఇతరులతో పంచుకోవడం అవసరం. వాటిని మీతోనే ఉంచుకుంటే, డిమెన్షియాతో ఉన్న వ్యక్తిని చూసుకోవడం మీకు మరింత కష్టం కావచ్చు. మీరు అనుభవించేది మీ పరిస్థితికి సహజమైన ప్రతిస్పందన అని మీరు తెలుసుకోగలిగితే, ఎదుర్కోవడం మీకు సులభం అవుతుంది. ఇతరులనుండి సహాయం అందే అవకాశం వస్తే, మీరు వారికి ఇబ్బంది కలిగిస్తున్నానని అనుకున్నప్పటికీ, దానిని ఆమోదించండి. ముందుచూపుగా ఆలోచించడానికి ప్రయత్నించండి మరియు అత్యవసర పరిస్థితిలో ఎవరైన ఒకరు వచ్చేలా ఏర్పాటు చేసుకోండి.

మీకోసం సమయం కేటాయించండి

మీకోసం మీరు సమయం కేటాయించుకోవడం అవసరం. దీనితో మీరు ఇతరులతో సమయం గడపగలుగుతారు, మీకు ఇష్టమైన పనులు చెయ్యడాన్ని ఆస్వాదించగలుగుతారు, సంరక్షణ బాధ్యత తీసుకునే వేరొకరిని చూసుకుంటే మీరు విశ్రాంతి తీసుకోగలుగుతారు.

మీ పరిమితులు తెలుసుకోండి

మరీ మితిమీరకముందే మీరు ఎంత తీసుకోగలరు? సంరక్షణ మరీ అధికారం చలాయించే స్థాయికి చేరేముందు ఎక్కువమంది సంరక్షకులు వారు ఎంతవరకు తీసుకోగలరు అని తెలుసుకోవాలి. మీ పరిస్థితి మరీ భరించలేని స్థాయిలో ఉంటే, ఒక సమస్యను నివారించడానికి సహాయం అడగడానికి చర్యలు తీసుకోండి.

మిమ్మల్ని మీరు నిందించుకోకండి

మీరు ఎదుర్కొనే సమస్యల గురించి మిమ్మల్ని మీరు లేదా డిమెన్షియాతో ఉన్న వ్యక్తిని నిందించకండి. గుర్తుంచుకోండి, వ్యాధే కారణం. మీ స్నేహితులు మరియు కుటుంబంతో మీ సంబంధం బలహీనపడుతున్నదని మీరు భావిస్తే, వారిని లేదా మిమ్మల్ని నిందించకండి. ఈ నేపథ్యానికి కారణం ఏమిటో తెలుసుకోవడానికి ప్రయత్నించండి మరియు వారితో దాని గురించి చర్చించండి. ఇతరులతో సంబంధాలు మీకు ఒక విలువైన సహాయానికి ఆధారం కావచ్చని గుర్తుంచుకోండి. ఇది మీకు మరియు డిమెన్షియాతో ఉన్న వ్యక్తికి ఇద్దరికీ లాభదాయకంగా నిరూపితం కావచ్చు.

సలహా తీసుకోండి మరియు కోరండి

మారుతున్న మీ పాత్రకు సంబంధించి మరియు డిమెన్షియాతో ఉన్న వ్యక్తిలో జరుగుతున్న మార్పులకు సంబంధించి సలహా కోరడం సహాయకారి కావచ్చు.

మీరు ముఖ్యమని గుర్తుంచుకోండి

మీకు మీరు ముఖ్యం. మరియు డిమెన్షియాతో ఉన్న వ్యక్తి జీవితంలో మీరొక ముఖ్యమైన వ్యక్తి. మీరు లేకుండా ఆవ్యక్తి లేడు. మీ సంరక్షణ మీరు చూసుకోవలసిన అవసరానికి ఇది మరొక కారణం.

సంరక్షుడైన మీకు సహాయం

సహాయం తీసుకోవడం మీకు క్రొత్త కావచ్చు. అయితే, తరచుగా జరిగే సంఘటనలలో, మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా ఇరుగు పొరుగు వారు మీకు మరియు డిమెన్షియాతో ఉన్న వ్యక్తికి సహాయం చెయ్యడానికి ఏదైనా చెయ్యాలని అనుకోవచ్చు. కాని, ఏది సహాయకారో లేదా దేనిని మీరు అంగీకరిస్తారో వారికి తెలియక పోవచ్చు. మీనుంచి ఒక మాట లేదా సలహా మరియు వీలైతే కొంత మార్గదర్శకం కూడా వారు సహాయం చెయ్యడానికి అవకాశం కల్పించవచ్చు. ఇది ఉపయోగకరం అనుకునేవారికి మరొకరికి సహాయపడుతుంది, డిమెన్షియాతో ఉన్న వ్యక్తికి సహాయకరం అవుతుంది మరియు మీకు కొంత సాంత్వన కలిగించవచ్చు.

ఒక స్వయం సహాయ బృందం (సంరక్షకులకు ఒక బృందం) మీకు సహాయానికి మరొక ఆధారం కావచ్చు. ఒక స్వయం సహాయ బృందం (సహాయ బృందం అనికూడా పిలుస్తారు) సంరక్షకులు కలవడానికి, వారి సమస్యలు పంచుకోవడానికి మరియు పరిష్కారాలకు మరియు ఒకరికొకరు సహాయపడడానికి ఒక అవకాశం కల్పిస్తుంది. అటువంటి సంరక్షకుల బృందాన్ని వెతుక్కోవడానికి అల్జీమర్స్ అసోసియేషన్స్ ఉండే దేశాల సంఖ్య పెరుగుతోంది. అటువంటి అసోసియేషన్ ఏదీ లేకపోతే ఒకటి స్థాపించడం గురించి మీరు ఆలోచించవచ్చు.

అదనంగా, మీ సంరక్షణ పాత్రలో సహాయం చెయ్యడానికి, మీరు నివసించే చోట అందుబాటులో ఉన్న వైద్యం, ఆచరణ, వ్యక్తిగత లేదా ఆర్థిక సహాయం గురించి తెలుసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. మీ వైద్యుడు, నర్సు లేదా ఒక సమాజ సేవకుడు మీకు అవసరమైన వనరులను గుర్తించి రెఫర్ చెయ్యగలరు.

డిమెన్షియాతో ఉన్న వారికి మరియు వారి సంరక్షకుల వైద్య మరియు సామాజిక సంరక్షణలో ఒక దేశానికి మరొక దేశానికి మధ్య విస్తృతమైన భేదాలున్నాయి. అయితే, మీరెక్కడ నివసించినా, సంరక్షకులకు అవసరమయ్యే కొన్ని ప్రధాన అవసరాలున్నాయి. అవి:

- రోగనిర్ధారణ మరియు సంరక్షణతో వైద్య సహాయం
- సంరక్షణకు సంబంధించిన ఆచరణ సమస్యలకు సహాయం

- సంరక్షణనుండి (విరామాలు) విశ్రాంతి
- సంరక్షకుడైన మీకు క్రమానుసార ఆరోగ్య పరీక్షలు
- ఇంటిలోనే సంరక్షణ, డే కేర్ సెంటర్, లేదా నర్సింగ్ హోమ్ సంరక్షణ
- సమాచారం

అల్జీమర్స్ అండ్ రిలేటెడ్ డిజార్డర్స్ సొసైటి ఆఫ్ ఇండియా - హైదరాబాద్ దక్కన్

మీ సహాయం కోసం ఒక ఆధారం

అల్జీమర్స్ అండ్ రిలేటెడ్ డిజార్డర్స్ సొసైటి ఆఫ్ ఇండియా - హైదరాబాద్ డెక్కన్ (ఎఆర్ డిఎస్ఐ హైదరాబాద్ డెక్కన్) అనేది ఎఆర్ డిఎస్ఐ యొక్క హైదరాబాద్ విభాగం. ఈ అసోసియేషన్ డిమెన్షియాతో ఉన్న ప్రజలు మరియు వారి కుటుంబాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ అల్జీమర్ అసోసియేషన్స్ సమాచారం అందిస్తాయి మరియు డిమెన్షియాతో ఉన్న ప్రజలకు మరియు వారి సంరక్షకులకు వారి దేశాలలోపలే సహాయం అందిస్తాయి.

అసోసియేషన్స్ సహాయ బృందాలను మరియు ప్రభావితమైన కుటుంబాలు మరియు సాధారణ ప్రజలకు విజ్ఞాన కార్యక్రమాలను రూపొందించడానికి పనిచేస్తాయి. ప్రతి దానిలో వైద్య మరియు శాస్త్రీయ విషయాలుంటాయి. కొంతమంది సభ్యులు కౌన్సిలింగ్, డే కేర్ సెంటర్స్, హోమ్ కేర్ మరియు ఇతర సంరక్షణ కార్యక్రమాలు కూడా అందిస్తారు.

మీరు ఈ క్రిందివాటి కోసం **ఎఆర్‌డిఎస్ఐ హైదరాబాద్ డెక్కన్** ని సంప్రదించవచ్చు:

- డిమెన్షియా గురించి మరింత సమాచారం
- జ్ఞాపకశక్తి క్లినిక్స్
- జ్ఞాపకశక్తి క్యాంపులు

- సంరక్షకుల శిక్షణ
- కౌన్సిలింగ్
- తెలుసుకునే కార్యక్రమాలు

దయచేసి కాల్ చెయ్యండి, వ్రాయండి లేదా మా వెబ్ సైట్ సందర్శించండి:

అల్జీమర్స్ అండ్ రిలేటెడ్ డిజార్డర్స్ సొసైటి ఆఫ్ ఇండియా - హైదరాబాద్ డెక్కన్

ARDSI. REMEMBER THOSE WHO CANNOT REMEMBER
HYDERABAD DECCAN CHAPTER

Alzheimer's and Related Disorders Society of India (ARDSI)
Hyderabad Deccan Chapter

ALAMBANA
CENTRE FOR DEMENTIA CARE

H No: 6-3-655/2/4, Ground Floor, Access Psychology Building,
Sangeet Nagar, Near Errum Manzil Metro Station,
Civil Supplies Bhavan lane, Somajiguda, Hyderabad – 500082.
Phone: 9121106681 Email: ardsihyd@gmail.com
Website: www.ardsihyd.org

REMEMBER THOSE WHO CANNOT REMEMBER
ARDSI

ఎఆర్ డిఎస్ఐ హైదరాబాదు డెక్కన్ ద్వారా పంపిణీ చెయ్యబడింది